
# ప్రజాపిత బ్రహ్మ జీవనగాధ



# అద్భుత జీవన పరివర్తన గావించే
# ప్రజాపిత బ్రహ్మా జీవన గాథ

-: ప్రకాశకులు :-

**ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము**

విన్నకోటవారి వీధి, విజయవాడ-1

అంతర్జాతీయ ముఖ్య కేంద్రము:

పాండవ భవన్, మౌంట్ ఆబూ (రాజస్థాన్)

అద్భుత జీవన పరివర్తన గావించే

# ప్రజాపిత బ్రహ్మ జీవనగాథ

ముద్రణ:
ఫిబ్రవరి-2013

ప్రతులు: 5000

కవర్ డిజైన్:
కాశీ

లేజర్ టైప్ సెట్టింగ్:
కాశీ డిజిటల్ ఆర్ట్స్,
ఫోన్: 533938
విజయవాడ-11

ముద్రణ:-
స్వామి ఆఫ్‌సెట్ ప్రింటర్స్,
గాంధీనగరం,
విజయవాడ-3, ఫోన్: 578211

## అద్భుత జీవన పరివర్తన గావించే

# ప్రజాపిత బ్రహ్మా జీవన గాథ

ప్రజాపిత బ్రహ్మ తమ అరవై సంవత్సరాల వయస్సులో అధికంగా పూజ, ఆరాధన, మనన చింతనలోనే గడిపేవారు. పరమాత్మ గుహ్య జ్ఞానాన్వేషణలోనే మునిగితేలేవారు. నీతి, నిజాయితీలతో నిండిన వీరి జీవిత ధ్యేయం పరమోత్కృష్టమైనది.

## ఎవరీ ప్రజాపిత బ్రహ్మా?

హైదరాబాదు సింథ్ (పాకిస్థాన్) నగరంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించారు. వీరి పూర్తి పేరు దాదాలేఖ్ రాజ్. వీరి తండ్రి ఒక స్కూల్లో అధ్యాపకునిగా పనిచేసేవారు. దాదాలేఖ్ రాజ్ తన ప్రతిభా విశేషత, అసమాన వ్యవహార జ్ఞానము, లోకజ్ఞత, మానవ స్వభావ, సంస్కారాలను ఇట్టే పసిగట్టగల సునిశిత బుద్ధి మొదలగు సద్గుణాలచే పేరుగాంచిన గొప్ప రత్నాల వ్యాపారిగా కాగలిగారు. వీరి ముఖ్య వ్యాపార కేంద్రాలు కలకత్తా, ముంబాయి, హైదరాబాద్, (సింథ్) నగరాలలో నడుస్తుండేవి.

సుప్రసిద్ధ రత్నాల వ్యాపారి కావున, వజ్రాలతో పొదిగిన ఉంగరాలు, కిరీటాలు తయారు చేయించుటలో వీరికి చాలా అభిరుచి ఉండేది. ఆ రోజులలో విలువ గల చక్కని అద్భుతమైన వస్తువుల తయారీకి వీరిని ప్రత్యేకించి పిలిపించేవారు.

వీరు సింథ్ హైదరాబాద్‌లో నివసిస్తూ ముంబాయి, కలకత్తా మొదలగు ప్రధాన నగరాలలో వ్యాపారం చేస్తున్న సమయంలో ఆనాటి సింథ్‌లో ప్రజలు పాశ్చాత్య సభ్యతకు అలవాటయ్యిరి. కాని వీరి దైహిక జన్మ సింథ్ కుటుంబంలో కలిగినప్పటికీ వీరి

కుటుంబము స్త్రీల గురించి పాశ్చాత్య సభ్యతకు ప్రభావితము కాకుండా, గౌరవప్రదంగా భారతీయ సంస్కృతి, సభ్యతలకు నిలయంగా ఉండేది.

వీరిది హిందూ వైష్ణవకుల (వల్లభాచార్య) సాంప్రదాయ మగుటచే ఆహారం శుద్ధ సాత్వికంగా ఉండేది. అది చాల మంది సింధీలకు నచ్చకపోయెడిది. చేసేది రత్నాల వ్యాపారంకావున ఆనాటి రాజ కుటుంబీకులకు, దాదాలేఖ్ రాజ్‌కు అతి సన్నిహిత సంబంధం ఉండేది. కోట్లకు పడగెత్తిన కోటీశ్వరుడైనప్పటికీ, సంఘంలో గొప్ప పేరు ప్రతిష్టలున్నప్పటికీ వీరిలో నమ్రత, మధురత, పరోపకార పరాయణత చెక్కుచెదరలేదు. ఎన్ని పరిస్థితులెదురైనా, ఎలాంటి ఆశాపిపాసలకులోనై వీరు తమ భక్తి భావనను, ధార్మిక నిష్ఠ నియమములను ఏనాటికీ విడిచిపెట్టలేదు. మహారాజు మొదలు కొని, నిరుపేదవరకు వీరినెంతో గౌరవించేవారు. ప్రతిభావంతమైన వ్యక్తిత్వము, తేనెలు చిందే తియ్యని స్వభావము దాదా లేఖ్‌రాజ్‌కు పెట్టని సొమ్ములు. విశాలమైన ఫాలభాగం, ఎత్తైన నిండు విగ్రహం, దివ్యకాంతులీనే ముఖవర్చస్సు, పెదవులపై తరగని చిరునవ్వు, వీరి ప్రసన్నమూర్తి ఒకసారి చూడగనే చూపరులను ఒక అవ్యక్త ఆకర్షణకు లోను గావించెడిది. వీరు అరవై సంవత్సరాల వయసులో కూడ చక్కగా, ఠీవిగా నడిచేవారు. నడుము వంచకుండా కూర్చునేవారు. ఎంత దూరమైన వస్తువును కూడ చూడగలిగేవారు. వినగలిగేవారు కూడ. కొండకోనలపై సునాయాసంగా ఎక్కగలిగేవారు. నవ యువకులకంటే కూడ చురుకుగా పని చేసేవారు. ఇలాంటి వీరి దినచర్య ఎంతటి సంయమ నియమాలతో కూడి ఉండేదో వీరి ఆరోగ్యానికి మూలమేదో ప్రబోధించేది. సోమరితనం, నిర్లక్ష్యం వీరిని ఏనాడూ స్పృశించలేదంటే అతిశయోక్తి కాదు. వీరి రాజకులోచిత మర్యాద, మృదుమధుర స్వభావం, మహోజ్వల చరిత్ర, అతి ఉత్తమ

జీవన సరళత ఇవే వారి ప్రతిభా విశేషతకు మూలమని చెప్పవచ్చు. దాదా స్వభావ సిద్ధంగా ఉదార గుణం కలవాడు. పీడిత ప్రజానీకానికి రెండు చేతులా దానం చేసేవారు.

## దివ్య సాక్షాత్కారాలచే అలౌకిక జీవనారంభం

ఈ విధంగా వీరి వ్యావహారిక, పారివారిక జీవితం సంతృప్తిగా సాగిపోతున్నది. తరువాత షుమారు 55-60 సం॥ల ప్రాయంలో ఉండగా వీరి మనసు భక్తివైపు అధికంగా మొగ్గుచూపనారంభించింది. ఏదో ఒక విధంగా అవకాశం కలుగజేసికొని ఈశ్వరుని గురించి మనన చింతన చేస్తూ అంతర్ముఖులై, తన్మయత్వంలో మునిగేవారు. మామూలుగా వీరు తమ గృహంలో సత్సంగం పెట్టుచూ ప్రతిరోజూ గీతాపారాయణం చేసేవారు. ఒకనాడు నియమానుసారం గీతాపఠనం చేయుచుండగా అకస్మాత్తుగా ఏదో దివ్యశక్తి ఆకర్షిస్తున్నట్లుగా అనిపించింది. వెంటనే విష్ణు చతుర్భుజుని సాక్షాత్కారమైనది. అతని నోటి నుండి అవ్యక్త శబ్దములతో "అహం చతుర్భుజమ్ తతత్వం" అనే మాటలు వినిపించాయి. తరువాత విష్ణు రూపము కొలది క్షణాలు కాగానే అంతర్ధానమైనది. ఈ సంఘటనతో వీరి ఆత్మ ఒక అలౌకికమైన ఆత్మిక అనిర్వచనీయానందంలో నిమగ్నమైపోయింది.

దాదాకు గురువులంటే చాలా భక్తి. వీరికి పన్నెండు మంది గురువులుండేవారు. తనకు కలిగిన ఈ సంఘటన రహస్యం చెప్ప మని ఏ గురువులనడిగినా మాకు తెలియదు, అది ఆ ఈశ్వరునికే తెలియాలి అన్నారు గురువులు. అపుడు దాదా ఇది భగవానుని కృప వలన నాకీ సాక్షాత్కారం కలిగింది అనుకున్నారు. ఇక రోజురోజుకీ మౌనంలో, ఏకాంతవాసంలో గడుపుట అధికమైనది. కొన్నాళ్ళకు వీరు కాశీలోని తన మిత్రునింటికి వెళ్ళిరి. తరచుగా పవిత్ర క్షేత్రంలో

గంగాస్నానం, దాన పుణ్యాలుగావిస్తూ భగవంతుని కీర్తించే సిద్ధ పురుషులనన్వేషించేవారు. కానీ ఈసారి గంగా స్నానాదులపై ధ్యాస కలుగలేదు. ప్రజలు వీరి కుటుంబీకులను మహాదానులని కీర్తించేవారు.

1936వ సంవత్సరం వీరి జీవితంలో సాక్షాత్కారాల సంవత్సరం అనవచ్చు. ఒకనాడు కాశీలోని తన మిత్రుని బాహ్యోద్యాన వనంలో ధ్యానావస్థలో ఉన్న సమయంలో పరమపిత పరమాత్ముని జ్యోతిర్లింగ సాక్షాత్కారమైనది. తరువాత మహా వినాశన సాక్షాత్కార మయినది. అణుబాంబులతో, గృహ కలహాలతో, ప్రకృతి వైపరీత్యా లతో ఈ తమో ప్రధానమైన కలియుగం ఎలా వినాశనం కానున్నదో సాక్షాత్కారంలో దర్శించారు. దాదా లేఖ్‌రాజ్‌కు ఈ సాక్షాత్కారమైనది. చిన్న చిన్న నక్షత్రాలు ఆకాశం నుండి భూమిపై పడి వాటిలో నుండి కొందరు దైవీరాజకుమారులుగా మారిపోతున్న దృశ్యం కనిపించింది. స్వర్ణయుగానికి ఈ దేవతలే పరిపాలకులు. ఇంతలో ఒక శక్తి-ఒక లైట్, ఒక వెలుగు కాంతిపుంజంపై నుండి దిగుతూ "నీవే ఈ క్రొత్త ప్రపంచానికి ఆధారంగా కాగలవు" అను మాటలు వినిపించాయి. కానీ ఎపుడు?... ఎలాగ? అనేది అగమ్యంగా తోచేది.

మిత్ర సంబంధీకులు వీరి అతిమౌనం, విశేష పరివర్తన అనుభవం చేసికొన్నారు. దాదాలేఖ్‌రాజ్‌కు తనకు కలుగుతున్న అలౌకిక సాక్షాత్కారాల అంతు తెలియలేదు. "అహం విష్ణు చతుర్భు జమ్ తతత్వం" దీని అర్థం ఏమిటి? ఈయన భగవంతుడా? ఏమి అర్థం కావడంలేదు!

ఆ రోజులలో వాతావరణం దివ్యమైనది, అలౌకిక రహస్య మయమైనట్టిది. వారి గృహంలో జరిగే సత్సంగానికి వచ్చిన వారికి వీరిని చూడగానే కొందరికి శ్రీకృష్ణుని సాక్షాత్కారమయ్యేది.

మరికొందరు ధ్యానావస్థలోనికి వెళ్ళి సత్యయుగ, రాధాకృష్ణుల అన్యదేవీ దేవతల సాక్షాత్కారం పొందేవారు.

ఈ దివ్య సాక్షాత్కారాలు జరిగిన తరువాత తన వ్యాపారానికి ఉద్వాసన చెప్పాలనే అంతః ప్రేరణ వీరికి బలీయంగా కలిగింది. వెంటనే కలకత్తాలో ఉన్న తన భాగస్థునకు తన ధృఢ సంకల్పాలను తెల్పారు. ఇంటికి ఈ విధంగా లేఖ వ్రాశారు.

"అల్లిఫ్‌కో అల్లా మిలా బే కోమిలీ
ఝూటీ బాద్‌షాహీ
ఆయీ తార్ అల్లిఫ్ కో హువా రేల్ కారాహీ"

దీని భావార్థం "నాకు పరమాత్మ ప్రాప్తి కలిగింది. నా భాగస్థునకు వట్టి రాజ్యాధికారం వలె రత్నాల వ్యాపారం లభించింది" అని. ఈ వాక్యాలచే వీరికి కలిగిన ఈశ్వరీయ అనుభూతి, భక్తి పారవశ్యం ఎంతటి పరాకాష్ట చెందినదో తెలిసికొనవచ్చును.

## పరమపిత పరమాత్ముని దివ్య ప్రవేశము

ఆ రోజుల్లో ఒక అద్భుత సన్నివేశం జరిగింది. ఒకరోజు దాదా స్వగృహంలో సద్గోష్టి జరుగుతుంది. అకస్మాత్తుగా దాదా మధ్యలో లేచి తన గదిలోనికి వెళ్ళి ధ్యానావస్థలో కూర్చున్నారు. అపుడే వారి జీవితంలో ఒక మహత్వపూర్ణమైన ఘట్టం మొదలైంది. వీరి ధర్మపత్ని, కోడలు వారి వెనుకనే గదిలోనికి తొంగిచూచి నిర్ఘాంత పోయారు. దాదాలేఖ్‌రాజ్‌కు తనలో ఎవరో ప్రవేశిస్తున్నట్లుగా అనుభవం అవుతుంది. అది ఒక లైట్. ఒక మైట్‌గా ఉన్నది. గది వాతావరణమంతా ఒక అతి దివ్యశక్తిశాలి స్థితిలో మునిగిపోయింది. దాదాలేఖ్‌రాజ్ నేత్రాలనుండి ఎర్రని జ్యోతి వెలుగులు కనులు మిరుమిట్లు గొలుపుచున్నాయి. వారి ముఖ మండలమంతా అరుణా

రుణ తేజస్సులతో దివ్యకాంతులు వెదజల్లుతూ గదినంతా అపూర్వ మైన ప్రభాకాంతులతో ముంచెత్తివేసింది. తన శరీరాన్ని పూర్తిగా ఆ శక్తి వశపరచుకొన్నట్లుగా అనిపించింది. ఇంతలో ఎవరో పైనుండి మాట్లాడుచున్నట్లుగా మెల్లమెల్లగా గంభీరమైన స్వరంతో ఈ విధంగా మాటలు వెలువడ్డాయి.

"నిజానంద స్వరూపం శ్శివోహం శివోహం
జ్ఞాన స్వరూపం శ్శివోహం శివోహం
ప్రకాశ స్వరూపం శ్శివోహం శివోహం"

తరువాత దాదా నేత్రాలు తిరిగి మూసుకొన్నాయి. కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి. మెల్లగా దాదాకనులు తెరచి గదినాలుగు మూలలా ఆశ్చర్యంగా పరికించనారంభించారు. మీరేమిటి పరిశీలిస్తున్నారు అని వారి కోడలు ప్రశ్నించగా-అతడెవరు? ఒక జ్యోతి ఏదో మహత్తరమైన శక్తి. అదొక క్రొత్త ప్రపంచం పైన సుదూరంలో నక్షత్రాల వలె ఎవరో ఉన్నారు. వారు క్రిందికి రాగానే దేవీదేవతా రాజకుమారీ, కుమారులుగా మారి పోవుచున్నారు. ఆ జ్యోతి... ఆ శక్తి... "ఇలాంటి దివ్యమైన ప్రపంచంగా నీవు మార్చాలన్నది. కానీ నేనెలా... నేనెలా... ఆ దేవతా లోకాన్ని తయారుచేయగలను? అతడెవరు? ఏదో ఒక జ్యోతి... ఏదో ఒక దివ్యశక్తి!... అని తనలో తాననుకొన్నట్లుగా సమాధానమిచ్చాడు". కానీ నిజానికి దాదా శరీరంలో పరమపిత పరమాత్మ శివుడే ప్రవేశించి నేను శివుడను... ప్రకాశ స్వరూపుడను... అని తన దివ్య పరిచయ మును ఇచ్చారు. ఆ పరమాత్మయే నూతన సత్యయుగ దేవతా ప్రపంచ పునఃస్థాపనకు నిమిత్తుడవు కమ్మని ఆదేశించారు. వెంటనే దాదా తన సాంసారిక, భౌతిక బంధనాలన్నింటినీ త్యాగం చేసి ఈశ్వరుని సేవకు సర్వ సమర్పితమయ్యారు. ఇప్పుడు దాదా పరమాత్మ శివుని సాకార సాధనంగా అయ్యారు.

నిరాకార పరమపిత శివ పరమాత్మ వీరికి "ప్రజాపిత బ్రహ్మ" అని నామకరణం గావించి వీరి ద్వారా మానవులకు నూతన జన్మ ఇచ్చారు. బ్రహ్మలోక నివాసి, పరమాత్మ శివుడు దాదా తనువును ఆశ్రయించి పుడమిలో కంటికి కనిపించకుండా కనుమరుగైపోయిన అతి సహజాతి సహజ శైలిలో ఈశ్వరీయ జ్ఞాన, రాజయోగాలను ప్రసాదించనారంభించారు. కరుణా సింధువగు పరమాత్మ ప్రబోధించే జ్ఞానం, దివ్య గుణధారణ గద్గద కంఠంతో విని ప్రజలు పరవశులై పోయేవారు. ఈ జ్ఞానానికి స్త్రీ పురుషులిరువురూ ప్రభావితులైననూ ఎక్కువ సంఖ్యలో స్త్రీలుండేవారు. పితాశ్రీ నారీజన జాగృతితో, ఉన్నతితో, విశ్వోన్నతి కలుగుతుందని ప్రారంభంనుండే ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా మాతలను నిమిత్తులుగా చేశారు. పితాశ్రీ ప్రజాపిత బ్రహ్మ ఎనిమిది మంది కన్యలు, ఒక మాతతో కలిపి ఒక కమిటీని తయారుజేసి తన సంపూర్ణ స్థిరచరాస్థులను మానవజాతి పునరుద్ధరణకై సర్వ సమర్పణం గావించారు.

పితాశ్రీలో అపకారికి కూడా ఉపకారం గావించే కళ్యాణకారి శుభదృష్టి ఉండేది. అతడెన్నో వాగ్వివాదములనెదుర్కొన్నాడు. విరోధులు పెట్టే బాధలు సహించాడు. కానీ పరమాత్మ ఆదేశాన్ని అక్షరాల పాటించారు. కామ క్రోధాది విషయాలను త్రికరణ శుద్ధిగా పోగొట్టుకొనుటకు కృషి చేసిరి. వీరి ఆదర్శప్రాయమైన జీవితం ఎందరినో తీర్చిదిద్దింది. ఇంతకు పూర్వమెపుడూ కూడ కుటుంబ జీవితంలో ఉంటూనే విషయాదులను జయించగల ఈ అపురూపమైన శిక్షణ ఎవ్వరూ ఇవ్వలేదు. 1937లో ఈ సంస్థ "ఓం మండలి" పేరుతో ప్రారంభమైనది. ఇదే యదార్థమైన "రాజస్వ అశ్వమేధ రుద్రజ్ఞాన యజ్ఞం" లేక ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంగా రూపొందినది. ఈ ప్రకారంగా ఒక నూతన ఆధ్యాత్మిక జీవనోదయం (మరజీవజన్మ) కలిగిన తరువాత పరమాత్మ

ఆయనకు "ప్రజాపిత బ్రహ్మ" నామధేయం ప్రసాదించాడు. అతని ముఖారవిందం ద్వారా ఈశ్వరీయ జ్ఞాన రాజయోగముల బోధ విని పవిత్రులగుటకు పరిశ్రమించే స్త్రీ, పురుషులే బ్రహ్మకుమారీ, కుమారులని పిలువబడుచున్నారు.

## పరమాత్మ శివుని రథం ప్రజాపిత బ్రహ్మా

సృష్టి జ్ఞానం, సృష్టికర్తయగు పరమాత్మ మాత్రమే ప్రసాదించ గలడు. పరమాత్మ బ్రహ్మ ముఖం ద్వారా ఉచ్ఛరించే మహా వాక్యాలను బ్రహ్మ ఆత్మ విని ధారణ చేసేది. ఒకే శరీరం, రెండు ఆత్మలు. ఆత్మ, పరమాత్మ ఉపయోగించనారంభించాయి. పర మాత్మ శిక్షకునిగా పరమాత్మ ప్రబోధించగా అతని ప్రథమ విద్యార్థిగా బ్రహ్మ ఆత్మ పాటించేది. బాబా నోటిద్వారా భగవానుడు బోధించే మహా వాక్యాలను బాప్‌దాదా మురళి అంటారు. భగవానుని ఈ జ్ఞానమురళి మధురాతి మధురం. జీవితాన్ని పూర్తిగా పరివర్తన చేసే ఈ మురళి బ్రహ్మబాబా చెపుతున్నారో, శివబాబా చెబుతున్నారో తెలియడం కష్టమయ్యేది. కాని అద్భుతమైన ఈ మురళి ఒక్కరి ద్వారా రాదు. సృష్టిచక్రంలో ఇరు ఆత్మల అపూర్వ సంగమంతో ఒక్కసారి మాత్రమే ఈ మురళి గానం గోపగోపికలమై వినగలము. బ్రహ్మ ఆత్మ ప్రథమంలో జిజ్ఞాసువు రూపంలో ప్రసంగించేది. తరువాత శ్రీమతాన్ని పాటించేది. ఇపుడు గీతలో భగవానుడు వాగ్ధానం చేసిన ప్రకారం "యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత!"... ఈనాడు అతి ధర్మగ్లాని జరుగుతున్న పాప భూయిష్టమైన కలియుగంలో మరల శివపరమాత్మ బ్రహ్మద్వారా సృష్టిలో అవతరించి, సత్య గీతా జ్ఞానమును ప్రసాదించి, రాక్షస గుణములను నిర్మూలించి, దేవతా గుణాలు గల దివ్య సాంప్రదాయములను స్థాపించుచున్నారు.

గీతా శాస్త్రంలో బ్రహ్మ అర్జునుని రూపంలో వర్ణింపబడిన ఒక నిమిత్తుడైన జిజ్ఞాసువు గీతలో వర్ణింపబడిన అర్జునుని పాత్ర వాస్తవానికి బ్రహ్మ పాత్ర. మానవుల ఉత్థాన పతనములకతీతంగా, సంపూర్ణ స్థితిని పొంది, వికారములపై విజయము సాధించి, సూక్ష్మ మోహపాశములను ఛేదించుకొని, ఒక్క పరమాత్మ స్మృతిలోనే మనసును నిలుపుటలాంటి స్థితిని బ్రహ్మ సాధించుట ద్వారా నిజంగా పరమాత్మ బ్రహ్మ రథంలో విరాజమానుడై బోధిస్తున్నారనే నగ్న సత్యం ఋజువవుతున్నది. ఆత్మను సారథి లేక పాత్రధారియనీ, శరీరమును రథమనీ లేక వస్త్రమనీ, గీతా భగవానుడు హింసాత్మక యుద్ధం చేయించలేదని బ్రహ్మ శరీరంలో అవతరించిన పరమాత్మయే సారథి. సంపూర్ణ సమర్పణ భావంతో అర్జునుడైన బ్రహ్మ తన శరీరమనే రథపు కళ్ళెములను భగవానునకు సమర్పించాడు. రథానికి పూన్చిన అశ్వాలు బ్రహ్మ-మనసు; బుద్ధి కళ్ళెము. బుద్ధి పరమాత్మకు సమర్పితం కాగానే పరమాత్మయే బ్రహ్మజీవన రథాన్ని సంభాళిస్తూ కర్మ చేసేవాడయ్యాడు.

పరమాత్మ శివుడు ధర్మ సంస్థాపనార్థం సాకార సాధనంగా చేసికొనిన బ్రహ్మ ఆత్మ సృష్టి చక్రారంభంలో (సత్యయుగంలో) శ్రీకృష్ణుని దివ్య జన్మ తీసికొంటుంది. మానవ సృష్టిని గీతలో కల్పవృక్షంతో పోల్చారు. ఈ కల్పవృక్షానికి మొట్టమొదటి ఆకు వంటివాడు శ్రీకష్ణుడు.

పైన పేర్కొన్న సంఘటనలు ముగ్గురి వ్యక్తిత్వాలు పరమాత్మ శివుడు, ప్రజాపిత బ్రహ్మ శ్రీకృష్ణుని కథలు ఒకటి మరొకటితో కలిసి భ్రమింపజేస్తాయి. వాస్తవానికి జ్ఞానమురళి పరమాత్మ శివుడు బ్రహ్మ ముఖం ద్వారా సర్వాత్మలకు వినిపించాడు. ఆ బ్రహ్మయే సత్యయుగంలో శ్రీకృష్ణుడై మురళితో ఆడుకొనేవాడు. కావున ఆ

మురళి మహిమ శ్రీకృష్ణుడు ఆటాడుకోనే మురళికి ఇవ్వబడింది. పరమాత్మ శివుడు ప్రవేశించిన రథంలోని ఆత్మ సత్యయుగంలో శ్రీకృష్ణుని జన్మ గైకొంటుంది. కావున స్వయంగా పరమాత్మ బోధించిన గీతాజ్ఞానం శ్రీకృష్ణుని ఆత్మ ఇచ్చినదనే అపోహ లేక భ్రమ కలిగించింది. కానీ పరమాత్ముడే బ్రహ్మారథంలో కూర్చొని ఇపుడు గీతాజ్ఞానం వినిపిస్తున్నారు. ఈ బ్రహ్మనే భగీరథుడు లేక భాగ్యశాలి రథం అంటారు.

## బ్రహ్మా బాబా అద్భుత వ్యక్తిత్వం

బాబా ప్రతిభావంతమైన వ్యక్తిత్వానికి యజమాని. వీరిలో సమదృష్టి పరిశీలనాశక్తి విశేషించి ప్రస్ఫుటించేది. ఎపుడు మాట్లాడాలి? ఎపుడు శాంతంగా ఉండాలి? ఎపుడు ప్రేమగా, మర్యాదతో వ్యవహరించాలి? ఎపుడు నేర్చుకోవాలి? నేర్పాలి? తెలిసి కొని ప్రవర్తించేవారు.

వీరి త్రికరణ శుద్ధి అమోఘం. ప్రతి ఆత్మను శిక్షకుని రూపంలో సంతృప్తిపరచేవారు. అపకారికి కూడ ఉపకారము చేసే శుభదృష్టి బాబాకు ఉండేది. బ్రహ్మాబాబా చూడటానికి సాధారణమైన మానవుడైనప్పటికీ తన సహజ స్వాభావిక యోగ్యతలచే, పురుషార్థంచే, అనుభవాలచే పండిన ఒక విశిష్టాత్మ. ఆత్మగౌరవంలో ఉండేవారికి స్వతఃస్సిద్ధంగానే గౌరవం లభిస్తుంది. ఈ విధమైన వ్యక్తులు ఏనాటికీ తమ కర్మేంద్రియాలకు ఆధీనులు కారు. ట్రస్టీగా ఉంటారు. ఇతరులలో కూడ ఆత్మ విశ్వాసం, ప్రేరణ కలిగించేవారు. సహజంగానే వీరు అనేకులలో ప్రేరణాస్రవంతి కలిగించేవారు. బాబాలోని ఆధ్యాత్మిక జాగృతి అనేకుల ఆత్మిక జాగృతికి ఆకర్షణ కలిగించేది. బాబా ఆత్మిక స్థితి ఎంత శక్తివంతమైనదంటే వీరి సమీపంలో కూర్చొన్న జిజ్ఞాసువులు కూడ దేహాతీత స్థితిని అనుభవించేవారు. వారిలోని చెడు సంకల్పాలన్నీ తొలగిపోయేవి.

బాబాలో మొదటినుండీ నేర్చుకొనే కళ ఉండేది. దానివలన ఎన్నో మారులు విద్యార్థులు కూడ అతనికి బోధకులుగా మారేవారు. దైనందిన జీవితంలో ప్రకృతితో కూడ బాబా ఎన్నో నేర్చుకొనేవారు, నేర్పేవారు. ఈ నేర్చుకొనే కళ, నమ్రత వారి వారి దృక్పథాన్ని అనుసరించి ఉంటుంది. " నేర్చుకొనేవాడే నేర్పగలడు. అనుసరించగలవాడే ఆదర్శ మార్గదర్శి కాగలడు." ఒక దివ్య మార్గదర్శి అగు బాబా శిక్షకునిగా జిజ్ఞాసువుల వద్ద ఏమి తీసికొనేవారు కారు. పరమాత్మ ప్రేమలోనే వారికి సర్వస్వం లభించేది. వీరి ఆత్మిక స్థితి చాల గొప్పది. చాలామందికి వారి ఎదురుగా కూర్చొన్నప్పుడు ప్రపంచానికి అతీతంగా శరీరము తేలికగా మారిపోతున్నట్లనిపించేది. ఆత్మిక జీవితంలో అడుగు పెట్టుటకు అంతః ప్రేరణ లభించి తమలోని లోటుపాట్లు ములుకుల్లా గ్రుచ్చుకొనేవి. పవిత్రులు కావాలనే అంతః ప్రేరణ లభించేది. వారి నేత్రాలు దివ్యదృష్టినార్జించేవి. బాబా నలుమూలలా ఒక దివ్యకాంతి కనులు మిరుమిట్లుకొలిపే అద్భుత ప్రకాశం తొంగిచూచేది. ఆ సమయంలో ఈ జీవితానికిది చాలు, ఈ ఆత్మిక సుఖాన్ని సదా పొందగలిగితే జన్మ ధన్యత చెందినట్లే అనుకొనేవారు. బాబా భ్రూమధ్య స్థానంలో దివ్యజ్యోతి ప్రకాశమానంగా వెలుగుతున్నట్లు కనిపించేది. వర్ణనాతీతమైన ఆత్మిక సుఖశాంతి అనుభూతి కలిగేది. ఎవరి మనసులోనైనా సందేహాలుంటే దానికి సమాధానం అంతఃకరణలోనే లభించేది. బాబా ఆధ్యాత్మిక ప్రభావం వారికి అపూర్వమైన స్నేహ సుగంధాన్ని ప్రసాదించేది.

దుఃఖంతో క్షోభించేవారు బాబా వద్దకు వచ్చి నవ్వుతూ శాంతచిత్తులై వెళ్ళేవారు, జన్మజన్మాంతరాలుగా ఎదురు చూచుచున్న తండ్రి మరల లభించినట్లుగా తలంచేవారు. బాబా ఏనాటికీ ఎవ్వరికీ అశుభం కలిగించేవారు కాదు. ఇదే ఇతరులకు బోధించేవాడు. "ఆత్మ పరమాత్మల దివ్య సంబంధమే పరమానందానుభూతికి త్రోవ".

పరమాత్ముని ప్రేమ కేవలం సాధు సన్యాసులకు, విశేష వ్యక్తులకు మాత్రమేగాక సర్వాత్మలకు సంబంధించినది. సత్యమైన మనసుకు పరమాత్ముడు దాసోహం అవుతాడు. ఋషులు, మునులు పరమాత్మతోడి సంబంధం జోడించినట్లు పేదలు కూడ ఈశ్వరునితో సంబంధం కలిగించుకొనవచ్చు.

బాబా శిక్షకుడేకాక మిత్రుడు కూడ. మిత్రునిగా బాబా ఎల్లరికీ ప్రేమాదరణలనిచ్చేవాడు. నిరంతరం తేలిపోతూ వినయంగా ఉండేవాడు. బాబా మనసులోని మాట ధైర్యంగా చెప్పుటకు ప్రోత్సాహమిచ్చేవారు. ఉపాధ్యాయుడు మరియు విద్యార్థుల మధ్య గల సన్నిహిత సంబంధం స్పష్టంగా ఉండాలని బోధించారు.

వంట, ఇంటిపని, బట్టలు ఉతికే పని, తోటపని ఈ విధంగా ప్రతిపనినీ అలౌకికంగా ఎలా మార్చుకోవచ్చునో బాబా నేర్పేవారు. దివ్యత్వం మానసిక స్థితి ఆధారంగా ఉంటుంది. కానీ బాహ్య స్థితిచే కాదు అనేవారు. బాబా నిద్రను పూర్తిగా జయించారు.

## ప్రజాపిత బ్రహ్మాద్వారా పరమాత్ముని ప్రబోధాలు

ఈశ్వరీయ జ్ఞానం అనేక గుహ్య రహస్యాలను స్పష్టీకరిస్తుంది. ప్రతి రహస్యంలో ఆత్మిక ఉన్నతి, సుఖ, శాంతి, ఆనందం నిండి వున్నవి.

సత్యమైన ఆత్మ బోధనలలో సత్యమైన జ్ఞానప్రకాశం నిండి ఉంటుంది. అతని మానసిక ఆలోచనలు విస్మృతిని భేదించి బాణం వలె లోనికి చొచ్చుకొనిపోతాయి. ఆత్మ పరమాత్మ సన్నిధిని చేరుతుంది. సత్య శిక్షకుడు ఆదర్శమూర్తిగా మారి బోధించేవాడే గానీ మాటల ద్వారా చెప్పడు. అలాంటివారినే మానవులు అనుసరించగలుగుతారు.

ప్రజాపిత బ్రహ్మ మానవజాతిపిత. ఒక చైతన్యమైన

ఉదాహరణమూర్తి. అతని వాక్కర్మలు ఆత్మికోన్నతికి ఆధార స్థంభాలు. అతని మార్గదర్శకత్వం అనేకులలో సంపూర్ణులు కావాలనే అంతః ప్రేరణనిచ్చింది. సంపూర్ణులు కావాలని అనుకొనుట మానవుల జన్మహక్కు. దీనికొరకు పరమాత్ముని శ్రీమతం పాటించుట బ్రహ్మ బాబాలోని అపూర్వ విశేషం. ఈ సమర్పణమయత్వం వీరికి అతీంద్రియ సుఖానుభూతినిచ్చింది. ఆజ్ఞాపాలన, విశ్వపరివర్తన కలిగించుటలో పరమాత్మకు అద్భుతంగా సహాయపడింది. సమర్పిత మనస్సు, సంపూర్ణ విశ్వాసం, ఆత్మగౌరవం, దివ్యబుద్ధి ఆధారంగానే అనేక అద్భుతాలు జరిగినవి.

ప్రజాపిత బ్రహ్మ యొుక్క ప్రేమ దివ్యబుద్ధిద్వారా బాధ్యతా మహిమను అనుభవం చేయించేది. ఇతరుల బాధలను, బంధనాలను విముక్తి గావించే యుక్తిని చూపించేది.

**ఓంశాంతి:-**

నేనెవరు? నేనెవరు? ఇది మానవుడు చిరకాలంగా అన్వేషిస్తున్నా తీరని చిక్కు ప్రశ్న. ఆత్మజ్ఞానం సుఖశాంతి, ప్రేమ నిధులకు నిక్షిప్తమైన తాళం చెవి వంటిది. ఎందరో మహానుభావులు ఎన్నో రకాలుగా ప్రయత్నించిననూ, పరిశోధించిననూ సంపూర్ణ ప్రాప్తి పొందుటలో విఫలురయ్యారనే చెప్పవచ్చును.

పరమాత్మ ఆత్మజ్ఞానాన్ని గ్రహించే శక్తి అవినాశీ ఆత్మలోనే ఉంటుంది. దివ్యబుద్ధి అనే మూడవ నేత్రంతో చూడండి. ఈ దైహిక శరీరంలో "ఒక అతి సూక్ష్మమైన అనాది అవినాశియగు ఆత్మ ఉన్నది" అని బోధించాడు.

ఆత్మయొక్క వాస్తవికత ఈ పదంలో ఉన్నది.

ఓం శాంతి

ఓం అనగా నేను ఆత్మను.

శాంతి అనగా శాంత స్వరూపము.

ప్రతి ఆత్మ ధర్మం ఐకమత్యం మరియు పవిత్రత స్వధర్మాలను గుర్తించుట చేతనే అన్ని విధాలుగా సుఖశాంతి సంతృప్తి జీవితంలో చోటు చేసికొంటాయి. ఆత్మజ్ఞానంతో సమస్త కోరికలకు విముక్తి కలుగుతుంది. ఈ విముక్తిచే ఆత్మ నిరాధారంగా, సర్వబంధనాల నుండి స్వతంత్రంగా మారుతుంది. సదా స్వీయ గౌరవంలో నెలకొనుటచే సదా నషాగా ఉండగలుగుతుంది.

బాబా అని పిలువబడే ప్రజాపిత బ్రహ్మ భగవానుని దివ్య కర్తవ్యానికి ప్రథమ సాధనమయ్యారు. సంపూర్ణ విశ్వాసం మరియు దృఢ నిశ్చయంతో మొదటిపాఠమైన 'ఓం శాంతి' నేర్చుకొని ఆత్మాభిమానిగా అయ్యారు. పరమాత్మకు విశ్వాసపాత్రుడైన విద్యార్థి కావున బాబా త్వరగా జ్ఞాన నిపుణత సాధించి ఇతరులకు నేర్పుటకు ఉదాహరణగా మారారు. వీరిని అనుసరించిన వారికి ఆత్మాభిమాని స్థితి కలిగి అపారమైన సుఖశాంతుల అనుభూతి కలుగుతుండేది.

## నిరాకార పరమాత్మ

ప్రజాపిత బ్రహ్మద్వారా పరమాత్మ తాను స్వయం ప్రభువునని, ప్రకృతి బంధనాలకతీతుడనని, సదా కళ్యాణకారి శివుడనని తన పరిచయమిచ్చారు. సంపూర్ణంగా మానవుల విముక్తికోసం మహా వాక్యాలను చర్చించనారంభించారు.

నిరాకారుడగు శివుడు జ్యోతిర్బిందువు. సర్వసంబంధాల సుఖసాగరుడు. తండ్రిగా జన్మనిచ్చి, తల్లిగా పాలించుతూ, శిక్షకునిగా దివ్యబుద్ధిని వరదానమిచ్చి సద్గురువుగా సత్యమార్గమును ఉపదే శించుతాడు. తోడునీడయై సమస్త అలౌకిక శుభకామనలను పూర్తి

చేస్తారు. ఆయన రాజయోగం నేర్పుతారు. సర్వసంబంధాలనూ పరమాత్మతో జోడించి అనుభూతిని కలిగించుకొని సంపూర్ణ స్థితిని పొందుటయే రాజయోగ లక్ష్యం. బ్రహ్మాబాబా శివబాబాతో సర్వ సంబంధాల అనుభవం కలిగించాడు. పరమాత్మ శ్రీమతం "మన్మనా భవ". ఈ అభ్యాసం వారి మానసికాలోచనలను ఏకాగ్రపరిచింది.

ఒకే ధ్యాస మానసికాలోచనలను స్థిరం గావించుటచే పరమపిత పరమాత్మతో సహజ సంబంధం కలుగుతుంది. సంబంధం అనగా స్నేహం. మానవాత్మల స్నేహమే, ప్రేమయే వారి మనో బుద్ధులను పరమాత్మ సమీపమునకు తెస్తుంది. ప్రేమ ఆత్మను పవిత్రంగా మార్చాలనే ధైర్యాన్ని ప్రసాదిస్తుంది. పవిత్రత చేతనే ఆత్మకు శక్తి లభించగలదు. బ్రహ్మాబాబాకు శివబాబాపై గల అఖండ ప్రేమ వారిని పవిత్ర స్వరూపులుగా చేసింది. వారి పనులన్నీ దివ్యమయంగా ఇతరుల గౌరవాదరాలకు యోగ్యంగా, శిక్షణా ప్రదంగా ఉండేవి. వారొక సత్యమైన కర్మయోగి. ప్రతి కర్మ చేస్తూ పరమపిత పరమాత్ముని స్మృతిలో నిమగ్నమయ్యేవారు.

**కర్మ:**

ఆత్మ సంస్కారం కర్మ చేస్తూ సంబంధం కలిగించుకొనుట. ఈ కాలచక్రంలో పృథ్వియనే కర్మక్షేత్రంలో ప్రతి కర్మ చేయబడు తుంది. సృష్టి ఆరంభంలో పవిత్రాత్మలు పవిత్రమైన శ్రేష్టకర్మ చేసేవారు. అందువలన అచట సంపూర్ణ పవిత్రత, సుఖశాంతులుండేవి. సృష్టి చక్రం మధ్యలో అనగా ద్వాపర యుగాంతంలో ఆత్మలన్నీ అపవిత్రంగా మారి అపవిత్ర కర్మ చేయనారంభించినందున పరిణామంలో దుఃఖాలు బంధనాలు మరియు కోరికలు వృద్ధి చెందుతాయి. పవిత్రత పూర్తిగా కోల్పోయినపుడు అపవిత్ర ఆత్మలు బంధనాల నుండి విముక్తులగుటకు శాంతి అన్వేషకులై శాంతిని అన్వేషిస్తూ

ఆనందాను భూతి పొందుటకు పురుషార్థం చేస్తారు.

బాబా కర్మల గుహ్య రహస్యాల జ్ఞానంబోధించి శ్రేష్టకర్మలా ప్రతికర్మ బంగారంవలె మారేట్లుగావించారు. కర్మల గుహ్యగతిని గ్రహించిన దానికి గుర్తు వాటినన్నిటినీ ఆచరిస్తూ సంతోషమును, శాంతిని అనుభవించుటయే. కర్మలకు బీజం ఆలోచనలే, నిరంతరం మీ మనసుని సదా ఒకే పరమాత్మ స్మృతిలో స్థిరంగా ఉంచండి. మనసు పవిత్రంగా అయినపుడు మీ వాక్కర్మలు ఇతరులకు సంతోషాన్నిస్తాయి. మీ దివ్య బుద్ధి ఇతరులను కూడ పరమాత్మతో సత్య సంబంధం జోడించుటకు ప్రేరేపిస్తుంది. కర్మ బంధనాలనుండి విముక్తి పొందేశక్తి పరమాత్మ సంబంధంతోనే లభిస్తుంది.

**డ్రామా:**

ఈ పృధ్వి ఒక రంగస్థలం. ఇచట ఆత్మలన్నీ శరీరమనే వస్త్రాన్ని ధరించి తమ అవినాశీ పాత్రాభినయాన్ని చేస్తాయి. ఈ అవి నాశి రంగస్థలంలో ప్రతి ఒక్క ఆత్మ తమ తమ పాత్రాభినయం చేస్తుంది.

ప్రతి ఒక్క ఆత్మ పాత్ర అపురూపమైన సమయం, సంఘటన మరియు కర్మానుసారంగా బయటపడుతుంది. బ్రహ్మాబాబా ఈ జ్ఞానం చేతనే పితృ సమానునిగా మారాడు. వీరిననుసరించి అనేకులు శ్రేష్టకర్మగావించే ప్రేరణ తీసికొన్నారు.

డ్రామాలో ఆత్మలు యదార్థజ్ఞానం తెల్సుకున్నప్పుడే ఉచిత కర్మ చేయగలరు. చేయించగలరు. కర్మలు యదార్థంగా ఉన్నప్పుడు డ్రామా నిర్విఘ్నంగా నడుస్తుంది. కానీ యాక్టరు తన కర్మల యదార్థరీతి గుర్తించలేనట్లయితే వ్యర్థకర్మలవుతాయి.

డ్రామాయొక్క జ్ఞానాన్నిచ్చి దాని పాత్రను చక్కగా నడిపించే

ఉద్దేశ్యముతో పరమాత్మ అవతరించి కర్మల గుహ్యగతిని ప్రబోధిస్తాడు. ప్రజాపిత బ్రహ్మద్వారా మానవాత్మలకు శ్రేష్ఠకర్మల జ్ఞానం లభించింది. ఒక మామూలు డ్రామాలో కూడ ఇద్దరు పాత్రధారుల పాత్ర ఒక్క రకంగా ఉండదు. అందువలన బాబా ప్రతి ఆత్మయొక్క విశేషతను గుర్తించి వారి ఆధ్యాత్మిక ఉన్నతి కోసం వ్యక్తిగతంగా సలహాలిచ్చారు.

**మహిళల గురించి:**

మహిళా జగతి పవిత్రమైనపుడు విశ్వమునంతా స్వర్గముగా చేయగలదు. ఇది భగవానుని మహావాక్యము. విశ్వపరివర్తనా దివ్యకార్యార్థం స్త్రీలనే విశేషపాత్ర అభినయించుటకు పరమాత్మ ఆదేశించారు. వారు ఆత్మిక శిక్షకుల రూపంలో ప్రతి ఆత్మకు మార్గ దర్శకులై పాలించగలరు. వారిలోని సమర్పణ భావము, దయ, సహనశీలత మొదలైన విశేషగుణాలే సదా ఈశ్వరీయ సేవలో ముందుంచాయి.

బాబా సదా పరమాత్ముని విశేష కార్యర్థం నిర్భయులుగా శక్తిశాలురుగా తయారుకండని చెబుతూ ఉండేవారు.

**పిల్లల గురించి:**

పిల్లలలోని అమాయకత్వం, నిష్కల్మషత్వం, పవిత్రత, సరళ స్వభావం ఎల్లరినీ ఆకర్షిస్తుంది. పసిపిల్లల నుండి పెద్దవారు ఎన్నో నేర్చుకోవాలి అని బాబా చెబుతూ ఉండేవారు. బాబా సదా పిల్లల లోని విశేషాలను వికసింపజేయుటకు ప్రోత్సహించేవారు. ప్రతిఒక్కరూ అనుభవంతో కొద్దో గొప్పో గ్రహించాలని సలహా యిస్తూ ఉండేవారు.

**పురుషుల గురించి:**

బాబా పురుషులను నిరంతరం వారి విశేషాలను గుర్తించుతూ నిర్ణయ శక్తిని పెంపొందించుకుంటే సుస్థిరముగా కుటుంబమును

చక్కగా చూచుకొనుటకు ఆత్మిక కళ్యాణార్థం ప్రోత్సహించేవారు. పిల్లలూ మీరు అధికారులుకండి. మార్గదర్శకులుగా కండి అని అనేవారు. ఆలోచన కాకుండా ప్రోత్సహించి పెంపొందింపజేయండి. ఎల్లప్పటికీ ముందు పరమార్థం చూచుకోవాలి అనేవాడు. బ్రహ్మ బాబా దీనికి ప్రత్యక్ష ప్రమాణం.

### వృద్ధుల గురించి:

వృద్ధుల జీవితం తమ కుటుంబానికి, సమాజ సేవకు సరిపోతుంది. అవకాశం లభించే వయసులో వారిని నష్టోమోహ స్మృతి స్వరూపులుగా మార్చి ఈశ్వరీయ సేవార్థం ప్రోత్సహించేవారు. పెద్దవారిలో అనుభవం ఉంటుంది. ఆ అనుభవం జీవితానికి అమూల్యనిధిగా మారి నవయువకుల జీవితాలను నూతన దిశవైపు తీసికొని వెళ్ళుతుంది.

## బ్రహ్మాకుమారీలు, బ్రహ్మాకుమారులు

దాదాలేఖ్‌రాజ్ సమర్పిత జీవితం ఈ జగతిలో వర్ణనాతీత మైనది. పరమపిత పరమాత్మని శ్రీమతానుసారం ఈశ్వరీయ జ్ఞాన శ్రవణంగావించే ఎనిమిదిమంది సోదరీమణులతో ఒక ట్రస్టీగా ఏర్పాటుచేసి బ్రహ్మబాబా తన స్థిరచరాస్థులనన్నింటినీ దానికి సమర్పితం గావించారు. కేవలం తన సంపూర్ణ సంపద మాత్రమేగాక పవిత్రతా యోగబలంతో విశ్వపరివర్తనా కార్య బాధ్యత కన్యలకు, మాతలకు సమర్పించారు. మాతలలోని సహజ స్వాభావిక గుణాలైన సహనం, వినయం, పరమాత్మకు సమర్పించుకొనే బుద్ధి మొదలైనవి గ్రహించి యోగ్య శిక్షకులుగా నియమించారు. వీరే బ్రహ్మ సంతానమైన బ్రహ్మకుమారీ, కుమారులు. వీరికి 14 సంవత్సరముల వరకు రాజయోగ శిక్షణ, త్యాగం, తపస్సు, సేవలో తత్పరత నేర్పబడినది. ఒక సంవత్సరం తపస్సు ఆరావళి పర్వత శిఖరావళిపైన

నెలకొని ఉన్న ఆబూ పర్వతంపై జరిగినది. భారతదేశ విభజన జరిగిన మూడు సంవత్సరాల తదనంతరం 1950లో ఈ విశ్వ విద్యాలయం కరాచీ నుండి ఆబూ పర్వతానికి ఆహ్వానంతో మార్చ బడినది. 14 సంవత్సరాల త్యాగ, తపస్సుల దీక్షలో మునిగిపోయిన మాతలకు, సోదరీమణులకు బాహ్య వాతావరణ జ్ఞానం పూర్తిగా ఉండేదికాదు. వీరి దినచర్యలో దివ్యగుణపాలన, ఈశ్వరీయ జ్ఞానపు లోతులలోకి వెళ్ళుట, ఆత్మిక సంభాషణ, ఆలోచనా సాగరమధనం, పరమాత్మ స్మృతి, కర్మణాసేవ చోటు చేసికొన్నవి. నలుమూలలా, రేయింబవళ్ళు సంతోషం, ప్రేమమయమైన వాతావరణంలో షుమారు 375 మంది సోదరీసోదరులు ఒక దైవీపరివారం వలె కలసిమెలసియుండేవారు. వీరి సంపూర్ణ త్యాగం, తపస్సు విశ్వసేవకై సమాయత్తపరచినది. ఈనాడు దేశవిదేశాలలో నెలకొనియున్న 5000 సేవా కేంద్రాలు సమర్పిత సోదరీమణుల కార్యదక్షతతో నిర్వహింప బడుచున్నవి. ఈ సేవా కేంద్రాలన్నిటికీ ముఖ్య అధ్యక్షురాలు ప్రకాశమణి దాదీగారు, ఉపాధ్యక్షురాలు జానకీ దాదీగారు. వీరి అధ్యక్షతన శ్రీమతం ప్రకారం చక్కగా కార్యక్రమములు జరుగు చున్నవి.

## త్వమేవ మాతాచ పితా త్వమేవ

బ్రహ్మాబాబా నిరంతరం మూడు సంబంధాల గురించి ముఖ్యంగా చెప్పేవారు. ఇదే మానవ జీవనాధారం. అవి పరమాత్మను పరమపితగా, పరమశిక్షకునిగా, పరమ సద్గురువుగా చేసికొనే అనుబంధం.

ఆత్మకు తన తండ్రిని గుర్తించగానే జన్మ హక్కు స్మృతిలోనికి వస్తుంది. పరమపిత పరమాత్ముని సంపద, జ్ఞానం, శాంతి, ఆనందం, ప్రేమ మరియు పవిత్రత అధికారికంగా సంక్రమిస్తాయి. అపుడు

ఆత్మలు పరమాత్మ భిక్ష కోరుకొనరు. అధికారంతో పరమాత్మ పాలన లభిస్తుంది. నేను పరమాత్మ సంతానాన్ని నాకెలాంటి చింతలేదు అనే అనుభూతి కలుగజేస్తుంది. పరమాత్మను తండ్రిగా గుర్తించుట అనగా సర్వాత్మలూ సోదరులే. జీవాత్మలందరూ సోదరీసోదరులు. ఈ జ్ఞానం, ధర్మం, జాతి, రంగు మొదలైన మత భేదాదులను నిర్మూలించి పవిత్రజీవనారంభం కలిగిస్తుంది. తనయునకు తండ్రి అంకితమైనపుడు, తనయుడు తండ్రిని అనుసరించినపుడు పితాపుత్రుల మధ్య సత్యసంబంధానుభూతి కలుగుతుంది. పరమ పిత శివపరమాత్మ బ్రహ్మాబాబా తనువు ఆధారంతో సత్యపిత పాత్ర అభినయించారు. శారీరక తండ్రులవలె తమ కోసం కొంత ఆస్థిని తీసికొన్నట్లుకాక అలౌకిక సంతానంవలె పాలించారు.

శివబాబా సృష్టికర్త మరియు సృష్టి జ్ఞానాన్ని ప్రసాదించి దివ్యాత్మలుగా ఎలాచేయాలో ప్రబోధించారు. సత్యశిక్షకునిగా సృష్టి రహస్యం తెలిపి దివ్యబుద్ధి-దివ్య గుణాలతోనే శివ పరమాత్మ ప్రతిదినం బోధించే జ్ఞానాన్ని బ్రహ్మ అభ్యసించి తానొక యోగ్యతగల శిక్షకునిగా మారి యోగ్య విద్యార్థులు అనుసరించే విధంగా తయారయ్యారు. జ్ఞానము సంపాదనకొక సహజమార్గం, బాబా శ్రేష్ట కర్మలచేతనే శ్రేష్ట భాగ్య నిర్మాణం జన్మ జన్మాంతరాల వరకు సంక్రమిస్తుందని నేర్పారు.

చివరకు పరమ సద్గురువుగా నిరంతరం ఒకే నిరాకార పరమపిత స్మృతిలో ఎలా ఉండాలో, అంతిమ సమయంలో కూడ అదే స్మృతి ఉండేట్లు బ్రహ్మాబాబా తాను నిరంతర స్మృతి పురుషార్థం చేసినేర్పారు. నిరంతర స్మృతిచే పూర్వజన్మల పాపాలు ఎలా భస్మమవుతాయో మన ప్రవర్తన, సంస్కారం, సచ్ఛరిత్ర ఎలా దివ్యంగా

రూపొందించుకొనవచ్చునో మరియు పరమాత్మనుండి సర్వప్రాప్తులు ఎలా సంక్రమిస్తాయో క్రియాత్మకంగా చేసి చూపించారు.

**జగదంబ సరస్వతి:**

సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ అనేక యోగ్యతలచే, అతి ఉన్నత సదాచరణచే జగదంబ సరస్వతి మహనీయురాలైనది. పదునెనిమిది సంవత్సరముల ప్రాయంలోనే దైవీ పరివారం వీరిని జగన్మాతగా అనుభూతి చేసికొన్నారు. వీరు మొదటి నుండియే సోదరీసోదరులనెల్లరినీ మాతృరూపంలో పాలన గావించేవారు. చివరకు అలౌకిక మాతా సంబంధీకులు కూడ వీరిని మాతృ దృష్టితోనే చూచేవారు. వీరు కొద్ది సమయంలోనే దైవీ పరివారం వారి పరిపూర్ణ విశ్వాసం పొందారు. ప్రతిఒక్కరూ ఎవరి ముందూ బయట పెట్టుకొనలేని తమ మానసిక గాధలను, వ్యధలను నిస్సంకోచంగా జగదంబ సరస్వతికి విన్నవించుకోనేవారు. బాబా ప్రతిఒక్క శ్రీమతాన్ని వెంటనే పాలించుట వీరిలోని ప్రత్యేకత. ఒకమారు జరిగిన పొరపాటు మరలకాకుండాయుండే అద్భుత శక్తి వీరికుండేది. అలసట అనునది వీరెరుగరు. కార్య సమాప్తితో పాటు అలసట తొలగిపోయే అనుభూతి కలిగేది. అతి మధుర స్నేహమమతా మూర్తి. వీరి మధుర వీణాలాపన అనేకులను ప్రభు ప్రేమలో పరవశింపజేసేది. వీరు తమ వ్యక్తిగత జీవితంలో అనేకులను విశ్వసేవాధారులుగా తీర్చిదిద్దారు.

అమృతవేళ బ్రహ్మ ముహూర్తంలో లేచి పరమాత్ముని గాఢానురాగ సంబంధంతో అనుభూతి చేసికొంటూ లవలీనమైపోయేవారు. వీరి ఉపన్యాసం గంగా ప్రవాహంవలె పొంగి ప్రవహించి ప్రతి ఒక్కరి హృదయాలను ఆ జ్ఞాన బిందువులు తాకి సత్యబోధ గావించేవి. బ్రహ్మాబాబావలె మాతేశ్వరి సరస్వతికూడ సదా విశ్వసేవాధారి. ఇతరులను తన సమానంగా తయారుచేయుటకు చక్కని పురుషార్థం గావించినది.

వీరు 24 జూన్ 1965లో షుమారు 45సం॥ల వయసులో ఆత్మలను పవిత్రంగా మార్చే అసాధారణమైన సేవార్థం తమ పార్థివ శరీరాన్ని విడిచిపెట్టారు. మాతేశ్వరి పరమోత్కృష్టమైన సేవాధారి. ప్రజాపిత బ్రహ్మ కార్యనిర్వహణలో అహర్నిశలూ తోడ్పడిన పవిత్ర ప్రముఖ సేవకురాలు. ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం యొక్క మొట్టమొదటి ముఖ్య అధ్యక్షురాలు.

## సహజ రాజయోగి పితాశ్రీ బ్రహ్మ

బ్రహ్మబాబా సదా ఏకీరస స్థితిలో నిమగ్నమైయుండేవారు, వారి గాఢమైన ధ్యానావస్థ, అలౌకిక స్థితి ప్రభావం వాతావరణాన్ని మహాశక్తిశాలిగాజేసి, అయస్కాంతంవలె వ్యాపించి ఇతరులను ఆత్మికత్వంలో ప్రతిబింబించేటట్లు గావించేది. వీరి ఫాలభాగం నయనాల తేజస్సుతో దేదీప్యమానంగా వెలుగుతుండేది. సముద్రుని వలె దయాప్రేమ పరిపూర్ణంగా ప్రవహించేవి. వీరిని సమీపించిన ఆత్మలు ఆ ప్రేమసాగరుని ప్రేమ ప్రవాహంలో మునిగితేలిపోయేవి. వారి సంకల్పాలతోటే కళ్యాణార్థం ఏం చేయాలో, వారినెలా సంతృప్తి పరచాలో బాబా వెంటనే గ్రహించేవారు. వీరు నిరంతరం ప్రసన్నంగా, నిర్మలంగా మృదు మందహాసం చేస్తూ జ్ఞానామృత ధారలను ప్రవహింప జేసేవారు. బాబా దృష్టి తీసికొన్నవారు ఆత్మిక తన్మయత్వంతో పరమాత్మ ప్రేమసాగర పుటలలో మునిగిపోయేవారు. వీరి హృదయ సింహాసనం అతి విశాలమైనది. అందరికీ అది పరమోన్నత స్థానమై విరాజిల్లేది. ఎల్లరి అలౌకికపు ఆశయాలను, అభిలాషలను పూర్తి గావించేవారు.

బ్రహ్మబాబా ఒక సత్యమార్గదర్శి. ఈ విశ్వమనే కీకారణ్య ములో అజ్ఞానమును తొలగించి దుఃఖ విముక్తికి సులభ మార్గం

ప్రదర్శించి సంపూర్ణత్వమనే ఉద్యానవనంలోకి వెళ్ళుటకు అడుగడుగునా అనుసరింపజేసేవారు.

**శ్రీమతం:**

నిరాకార పరమపిత పరమాత్మ శివుడు స్వయంగా ప్రజాపిత బ్రహ్మముఖం ద్వారా పలికిన శ్రేష్టమైన మహావాక్యాలను శ్రీమతం అంటారు. వాటిలో కొన్ని ముఖ్య మహావాక్యాలు "దేహ సహితంగా దైహికమైన సర్వ సంబంధాలను, సర్వధర్మాలనూ మరచి కేవలం ఒక్క నన్ను (పరమాత్మను) మాత్రమే స్మరించండి.

**సనాతన సత్యాలు:**

పరమపిత పరమాత్మ విశ్వ ఇతిహాసం, భూగోళం, ధర్మం, రాజనీతి, దర్శనాల గుహ్య రహస్యాలు ప్రబోధించారు.

## శివభగవానువాచ:

1. మధురమైన సంతానమా! సృష్ట్యాదిలో మీరే పవిత్ర స్వరూపంగా, శాంతి శక్తి స్వరూపాత్మలుగా ఉండేవారు. మీకు పూర్వ స్మృతి కలుగుతున్నదా? ఈ సృష్టి నాటకంలో పాత్రాభినయం చేస్తూ చేస్తూ మిమ్మల్ని మీరు మరచి, మీ స్వధర్మాన్ని కూడ మరచిపోయారు. ఇపుడు పునః నా స్మృతితో పావనులై మీ ఆది స్వరూపాన్ని ధరించండి.

2. మానవాత్మలకు, సర్వధర్మాత్మలకు, దేవాత్మలకు కూడ నిరాకార పరమాత్ముడనగు నేనే పరమపితనని గుర్తించండి. కావుననే సర్వాత్మలకు కేవలం నా ఒక్కని ద్వారానే నిరాకార అనాది శక్తి సంక్రమిస్తుంది. సర్వాత్మలకు స్థూల సూక్ష్మ శరీరాలున్నాయి. నేను ఒక్కనినే దేహ రహితుడను. జనన మరణాతీతుడను.

3. ప్రియ సంతానమా! మీరు చేసిన కర్మానుసారం, ఫలితం లభిస్తుంది. కర్మల గుహ్యగతిని గుర్తించి తమ పూర్వకర్మల ఖాతాను యోగ బలంచే భస్మం చేయండి. అపుడే శ్రేష్టకర్మలాచరించగలరు.

అపుడు భవిష్యత్తులో సత్యయుగ సృష్టి యందు జన్మ లభిస్తుంది. సంపూర్ణారోగ్యం, సంపద, సంతోషం సమృద్ధిగా ఉంటుంది.

4. తీయని పిల్లలూ! విశ్వగడియారంలో ఇప్పుడెంతయినది? విశ్వేతిహాసంలో ఇప్పుడు నూతన స్వర్ణయుగం యొక్క అమృతవేళ ఆరంభమవనున్నది. కలియుగ ప్రపంచం వినాశనం తప్పక జరిగి తీరుతుంది. సత్యయుగారంభం, కలాయుగాంతమునకు ఈ కళ్యాణకారి పురుషోత్తమ సంగమ యుగపు ఈ కొద్ది సమయం లోనే సత్యయుగ ప్రపంచ స్థాపనకై తయారుకండి.

5. ఇది సత్య ప్రధానమైన సత్యయుగ సృష్టి స్థాపన మరియు తమో ప్రధానమైన కలియుగ సృష్టి వినాశన సమయం. నేను గీతా జ్ఞానదాతను, శివపరమాత్మను. ఈనాటి అతిధర్మగ్లాని జరిగిన సమయంలోనే పునః సత్యగీతాజ్ఞాన బోధ చేయుచున్నాను.

6. ఆత్మిక వత్సలారా! మీరు జన్మజన్మాంతరాలుగా ముక్తి, జీవన్ముక్తి ప్రసాదించమని ప్రార్థించారు. ఇపుడునేనెవరో, ఎలాంటి వాడినో అదేవిధంగా నన్నెరింగి ఒక్క క్షణంలో మీ ఈశ్వరీయ జన్మ హక్కు సత్యయుగ దైవీ స్వరాజ్యమును అధికారంతో సంప్రాప్తింప జేసికొనండి.

## సమస్త విశ్వవరదాత-ఫరిస్తా స్వరూపుడగు బాబా

ప్రారంభంలో విశ్వం నలుమూలలా అనేకులు సంపూర్ణ బ్రహ్మ యొక్క సాక్షాత్కారం చేసికొన్నారు. ప్రజాపిత బ్రహ్మ చూడ టానికి మానవమాత్రునిగా కనిపించేవారు. కాని అతి సుందరమైన, పరమదర్శనీయంగా, మెరిసే వెన్నెల మడుగులాగ భౌతిక తత్వాలక తీతంగా ఆకారీ రూపంలో కనిపించేవారు.

అతని ఫాలభాగం దివ్య ప్రకాశంతో మిరుమిట్లు గొలుపుతూ

వెలిగిపోయేది. 18 జనవరి 1969లో ప్రజాపిత బ్రహ్మ సంపూర్ణ అవ్యక్త ఫరిస్తాస్థితిని పొంది సూక్ష్మలోక నివాసిగా అయ్యారు. ఇప్పటికీ అవ్యక్త రూపంలో మానవసృష్టికి శుభ భావనల, శుభకామనల రూపంలో వరదానాలిచ్చి సేవచేయుచున్నారు. పరమాత్మ శివుడు బ్రహ్మ ద్వారా ఆయన ఎవరో, ఏ విధమైనవాడో అనుభవం చేయించాడు. వీరు తమ యోగంతో కర్మేంద్రియాలను పూర్తిగా జయించి సమన్వయం గడించారు. సంపూర్ణ నిర్వికారి, సర్వగుణ సంపన్నత గల, కర్మాతీతుడై పరమపిత శివపరమాత్మవలె సమాన స్థితిని సంప్రాప్తింపజేసికొని, నిరాకారుడగు పరమాత్మ శివుని సదా సాంగత్యం కోసం, అతని దివ్య పవిత్ర సన్నిధి కోసం తమ స్థూల దేహమును త్యజించిరి. ప్రజాపితబ్రహ్మ మరియు పరమాత్మల (ఆత్మ పరమాత్మ) సంగమాన్ని బాప్‌దాదా అంటారు.

బ్రహ్మబాబా తన శరీరాన్ని విడిచే కొద్దిరోజుల ముందు అస్థి మాంసాదులతో కూడిన శరీరం లేనట్లుగానే కనిపించేది. వీరి శరీరం కుసుమకోమల సదృశ్యమైనది. ఆత్మ పేరుకు మాత్రమే విరాజమానమై ఉండినట్లుండేది. సూక్ష్మలోకంలోని ఫరిస్తాస్థితిలో విశ్వ స్థితిగతుల నెరుంగవచ్చు. దేహ బంధనాలకతీతంగా ఉన్న కారణం చేత తమ కార్య విధులచేత పరమపిత పరమాత్ముని సంపూర్ణ విశ్వ మానవ సమక్షంలో ప్రత్యక్షంగావించే సేవలో తత్పరమై యున్నారు. వాటిని సాక్షాత్కార రూపంలో లేక స్వప్న దివ్య దృష్టి తరంగాల రూపంలో అనుభవం చేసికొనవచ్చును.

సమయానుసారంగా అవ్యక్త బ్రహ్మ ఈ సాకార సృష్టిపై దివ్యదృష్టి వరదానం లభించిన ఒక విశేష రాజయోగిని కన్య (గుల్జార్ దాది, హృదయ మోహిని) అమె శరీరాన్ని ఆధారంగా తీసికొని పరకాయి ప్రవేశం గావించి ఈనాటికి తన పిల్లల్ని కలిసికొంటున్నారు.

తన ఆత్మ సంతానమును కలిసికొనాలంటే మానవ శరీరమును ఆధారంగా తీసికొనవలసివస్తుంది. పరమాత్మ సూక్ష్మలోకనివాసియైన అవ్యక్త బ్రహ్మ తనువు ద్వారా సర్వాత్మలనూ, అశాంతిమయమైన ఈ ప్రపంచానికి దూరంగా, కర్మాతీత అవ్యక్త స్థితికి శాంతిధామానికి గొనిపోతారు.

## విశ్వంలో లైట్‌హౌస్

పితాశ్రీ బ్రహ్మ స్మృతి చిహ్నంగా నెలకొలుపబడిన శాంతి స్థంభం (మధువనం)
శాంతి స్థంభం
దివ్యగుణధారణ చేయుట
స్మృతియాత్ర చేయుట
పవిత్రులగుట, పవిత్రంగా చేయుట

**అతి ప్రియాతి ప్రియమైన పితాశ్రీ దివ్య సంస్మరణలో:**

మన జీవితాలను కమల పుష్ప సమానంగా తీర్చిదిద్దారు.

శివబాబా యొక్క సాకార సాధనమై ముక్తి, జీవన్ముక్తికి మార్గదర్శకులయ్యారు. ఈనాటికీ అవ్యక్త రూపంలో మనస్థితిని అవ్యక్తంగా మార్చుటలో నిమగ్నమైయున్నారు.

**పవిత్రతా స్థంభం:-**

★ త్రికరణ శుద్ధిగా ఇతరులను దుఃఖ పెట్టవద్దు.
★ అనంతమైన తండ్రిని, వారసత్వాన్ని జ్ఞాపకం చేయండి.
★ ముక్తి జీవన్ముక్తి మీ జన్మ హక్కు.

**శక్తి స్థంభం:-**

★ నిశ్చయంలోనే విజయమున్నది.
★ జ్ఞాన స్వరూపులుకండి. ప్రేమ స్వరూపులుకండి.శక్తి స్వరూపులు కండి.

★ శ్రీమతంపై నడవండి. శ్రేష్ఠంగాకండి.
★ మధురమైన సంతానమా! మిమ్మల్ని మీరు ఆత్మగా భావిస్తూ నిరంతరం నన్ను పారలౌకిక తండ్రిని స్మృతించండి.
★ అల్లారుముద్దు బిడ్డలూ ఈ సహజ రాజయోగం ద్వారానే మీ జన్మ జన్మాంతరాల వికర్మలు దగ్ధం అవుతాయి.
★ భాగ్యశాలీ సంతానమా! ఈ పురుషోత్తమ సంగమ యుగంలో మీకు లభించిన ఈశ్వరీయ జన్మ వజ్ర సమానమైనది.

**జ్ఞాన స్థంభం:-**

★ సమయం స్వల్పంగా ఉన్నది. పొరపాటులు చేయకండి.
★ అవినాశీ జ్ఞాన ధనం దానం చేయండి.

ప్రియమైన వత్సలూ! శివ పరమాత్మ సర్వాత్మలకూ పరమపిత. సమస్త దేశాలలో సర్వతీర్థాలలోకెల్ల ఆబూ తీర్థ స్థానం సర్వశ్రేష్ఠ తీర్థ స్థానం.

ఈ రహస్యం ఎల్లరకూ ప్రబోధించండి.

పరమపిత శివపరమాత్మ ప్రజాపిత బ్రహ్మాద్వారా నెలకొల్పబడిన సత్యగీతా జ్ఞానము మరియు సహజ రాజయోగం గురించి ప్రభోదించే ఈ విశ్వవిద్యాలయం శాఖలు దేశవిదేశాలలో ఈనాడు 5000కి పైగా ఉన్నవి. శాంతి సందేశాన్నిచ్చే పరమోత్కృష్టమైన సంస్థ ఇదే అని దీనికి U.N.O.లో సభ్యత్వమిచ్చినారు. 1982 సం॥ నుండి ప్రతి సంవత్సరం విశ్వశాంతి మహోత్సవాలు జరుగుచున్నవి. అతి సుందరమైన ప్రకృతి సౌందర్యానికి ఆటపట్టయిన ఆరావళి పర్వత పంక్తులపై నెలకొని ఉన్న మౌంట్ ఆబూ రాజస్థాన్‌లోని ముఖ్య కేంద్రమున ఏర్పాటు చేయబడిన ఈ అంతర్జాతీయ విశ్వశాంతి మహోత్సవ సభలలో 42 దేశాలకు పైగా దేశ విదేశాల ప్రముఖులు,

పత్రికా విలేఖరులు, రాజకీయ, సామాజిక, ధార్మిక రంగాలలోని సుప్రసిద్ధ వ్యక్తులందరూ పాల్గొనిరి. విశ్వశాంతి మహోత్సవాలను జరుపుటలో గల ముఖ్యోద్దేశ్యములు.

## విశ్వశాంతి సమ్మేళనం యొక్క ఉద్దేశ్యము

1. విశ్వసోదర భావము మరియు పరమపిత పరమాత్ముని సంబంధము ఆధారంగా విశ్వశాంతి విశ్వసమైక్యతకై సామూహిక కృషి చేయుటకై ప్రపంచములోని వివిధ రాజకీయవేత్తలు, విద్యావంతులు సమాజంలో అన్ని వర్గాలవారికి ఉపయోగకరమయిన జ్ఞానము, అనుభవపూర్వకమయిన సిద్ధాంతాలూ వ్యాప్తి చేయుట.

2. సాంఘిక పరివర్తన మరియు శాంతి సమైక్యతల అభివృద్ధికై రాజయోగం ద్వారా ఆలోచనా సరళిని మార్పుచేయుట.

3. కుటుంబము, సమాజము, దేశము మరియు ప్రపంచములో శాంతిని పరిరక్షించి పురోభివృద్ధి చేసే భాధ్యతను యువకులు తమ భుజస్కంధాలపై నిలుపుకొనే విధంగా శిక్షణనిచ్చి సంసిద్ధులుగా చేయుట.

## రెండవ విశ్వశాంతి సమ్మేళనంలో స్వీకరించబడిన శాంతి నివేదిక:

ఈ ప్రపంచంలో దారిద్ర్యము, రోగాలు, కల్తీ, అన్యాయము, క్రూరత్వము మరియు యుద్ధము మొదలైన విషయాలను నిర్మూలించాలనేది అంతర్జాతీయంగా గుర్తించబడినది.

కాని అశాంతికి, శాంతి విచ్ఛేదనకు ముఖ్య కారణాలు చెడు అభిప్రాయాలు, మానసిక భావావేశాలనరికట్టలేకుండుట, ద్వేషం, లోభానికి వశమగుటయే అని కూడ గుర్తించబడినది.

ఇపుడు ప్రజలకు ప్రపంచశాంతి మహోత్సవం వెల్లడి

చేసేదేమనగా చెడు సంస్కారాలు, చెడు ఆలోచనల నుండే ఉత్పన్న మవుతాయి.

ఇపుడు శాంతిసమైక్యత, ఆరోగ్యము, సంతోషము, ప్రేమ, పరస్పర సహకారము, సదవగాహన, ఆత్మీయతకల ఒక దివ్య నవ సమాజ నిర్మాణము గావించాలని అభిప్రాయంతో జరుపబడినవి.

## ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము యొక్క ముఖ్యోద్దేశ్యములు

### 1. ఆధ్యాత్మిక జ్ఞాన శిక్షణ:

సర్వాత్మల పిత, జ్ఞాన సాగరుడునగు జ్యోతిర్బిందు శివ పరమాత్ముడు బోధించిన సృష్టి ఆది మధ్యాంత జ్ఞానము, సర్వ ధర్మముల పుట్టు పూర్వోత్తరములు, ఆత్మ పరమాత్మల యదార్థ పరిచయం మొదలగు ఆధ్యాత్మిక విషయములనెల్లరకు ఉచితముగా కోర్సు రూపమున బోధించుట.

### 2. విశ్వ నవ నిర్మాణము:

నేడు సమాజములో వేర్లు పాతుకుని పోయిన ధర్మ భ్రష్టత, కర్మ భ్రష్టత, విషయవికారలోలత్వము, అంధ విశ్వాసములు మున్నగు ఆత్మపతన హేతువులను సమూలంగా నిర్మూలించి ధర్మ శ్రేష్టులుగా, కర్మ శ్రేష్టులుగా, దైవ ప్రియులుగా తీర్చిదిద్ది జీవాత్మలందరిలో ఆధ్యాత్మిక జాగృతిని కలిగించుట.

### 3. విశ్వశాంతికై రాజయోగ శిక్షణ:

గృహస్థ జీవితమునందుంటూ సంపూర్ణ మానసిక, శారీరక శాంతిని అనుభవించుటకు యదార్థమయిన ఈశ్వరీయానుభూతిని అతి సహజంగా పొందుటకు ఉచితముగా సహజ రాజయోగాభ్యాస శిక్షణనిచ్చుట.

పత్రికా విలేఖరులు, రాజకీయ, సామాజిక, ధార్మిక రంగాలలోని సుప్రసిద్ధ వ్యక్తులందరూ పాల్గొనిరి. విశ్వశాంతి మహోత్సవాలను జరుపుటలో గల ముఖ్యోద్దేశ్యములు.

## విశ్వశాంతి సమ్మేళనం యొక్క ఉద్దేశ్యము

1. విశ్వసోదర భావము మరియు పరమపిత పరమాత్మని సంబంధము ఆధారంగా విశ్వశాంతి విశ్వసమైక్యతకై సామూహిక కృషి చేయుటకై ప్రపంచములోని వివిధ రాజకీయవేత్తలు, విద్యావంతులు సమాజంలో అన్ని వర్గాలవారికిఉపయోగకరమయిన జ్ఞానము, అనుభవపూర్వకమయిన సిద్ధాంతాలూ వ్యాప్తి చేయుట.

2. సాంఘిక పరివర్తన మరియు శాంతి సమైక్యతల అభివృద్ధికై రాజయోగం ద్వారా ఆలోచనా సరళిని మార్పుచేయుట.

3. కుటుంబము, సమాజము, దేశము మరియు ప్రపంచములో శాంతిని పరిరక్షించి పురోభివృద్ధి చేసే భాధ్యతను యువకులు తమ భుజస్కంధాలపై నిలుపుకొనే విధంగా శిక్షణనిచ్చి సంసిద్ధులుగా చేయుట.

## రెండవ విశ్వశాంతి సమ్మేళనంలో స్వీకరించబడిన శాంతి నివేదిక:

ఈ ప్రపంచంలో దారిద్ర్యము, రోగాలు, కల్తీ, అన్యాయము, క్రూరత్వము మరియు యుద్ధము మొదలైన విషయాలను నిర్మూలించాలనేది అంతర్జాతీయంగా గుర్తించబడినది.

కాని అశాంతికి, శాంతి విచ్ఛేదనకు ముఖ్య కారణాలు చెడు అభిప్రాయాలు, మానసిక భావావేశాలనరికట్టలేకుండుట, ద్వేషం, లోభానికి వశమగుటయే అని కూడ గుర్తించబడినది.

ఇపుడు ప్రజలకు ప్రపంచశాంతి మహోత్సవం వెల్లడి

చేసేదేమనగా చెడు సంస్కారాలు, చెడు ఆలోచనల నుండే ఉత్పన్న మవుతాయి.

ఇపుడు శాంతిసమైక్యత, ఆరోగ్యము, సంతోషము, ప్రేమ, పరస్పర సహకారము, సదవగాహన, ఆత్మీయతకల ఒక దివ్య నవ సమాజ నిర్మాణము గావించాలని అభిప్రాయంతో జరుపబడినవి.

## ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము యొక్క ముఖ్యోద్దేశ్యములు

### 1. ఆధ్యాత్మిక జ్ఞాన శిక్షణ:

సర్వాత్మల పిత, జ్ఞాన సాగరుడునగు జ్యోతిర్బిందు శివ పరమాత్ముడు బోధించిన సృష్టి ఆది మధ్యాంత జ్ఞానము, సర్వ ధర్మముల పుట్టు పూర్వోత్తరములు, ఆత్మ పరమాత్మల యదార్థ పరిచయం మొదలగు ఆధ్యాత్మిక విషయములనెల్లరకు ఉచితముగా కోర్సు రూపమున బోధించుట.

### 2. విశ్వ నవ నిర్మాణము:

నేడు సమాజములో వేర్లు పాతుకుని పోయిన ధర్మ భ్రష్టత, కర్మ భ్రష్టత, విషయవికారలోలత్వము, అంధ విశ్వాసములు మున్నగు ఆత్మపతన హేతువులను సమూలంగా నిర్మూలించి ధర్మ శ్రేష్టులుగా, కర్మ శ్రేష్టులుగా, దైవ ప్రియులుగా తీర్చిదిద్ది జీవాత్మలందరిలో ఆధ్యాత్మిక జాగృతిని కలిగించుట.

### 3. విశ్వశాంతికై రాజయోగ శిక్షణ:

గృహస్థ జీవితమునందుంటూ సంపూర్ణ మానసిక, శారీరక శాంతిని అనుభవించుటకు యదార్థమయిన ఈశ్వరీయానుభూతిని అతి సహజంగా పొందుటకు ఉచితముగా సహజ రాజయోగాభ్యాస శిక్షణనిచ్చుట.

**4. మహిళా జనోద్ధరణ:**

"మాతృదేవోభవ", "వందేమాతరం", "గృహలక్ష్మి", "ఆది శక్తి" ఇత్యాది మహిళా జన ప్రస్తుతికి పుట్టినిల్లు మన భారతావని. వర్తమాన కలియుగమున అట్టి మహిళాజన సన్మానము ప్రాయ లోపమై వున్నది. ఇపుడు మహిళా జనౌన్నత్యమును పునరుద్ధరించుట కొరకై కన్యలకు మాతలకు నైతిక, చారిత్రకశీల శిక్షణను చక్కగా ప్రబోధించి, చైతన్య గంగలైన మహిళామణుల ద్వారానే భారత దేశమును స్వర్ణ భారతముగా పరివర్తింపజేయుట.

ఈ విధముగా ఈశ్వర నిర్మితమగు ఈ సంస్థ విశ్వశాంతి, విశ్వ సౌభ్రాతృత్వము, విశ్వకళ్యాణకామన, విశ్వకుటుంబత్వము మున్నగు దివ్యములైన, మహోజ్వలములైన ఉద్దేశ్యములతో మానవుని మాధవునిగా మార్చుతూ, విశ్వ చైతన్యమును కలిగించుచున్నది. దయాసాగరుడగు పరమాత్ముడిపుడు సహజ గీతాజ్ఞాన రాజ యోగముల ద్వారా ఆది సనాతన దేవీ దేవతా ధర్మమును పునరుద్ధరించు చున్నారు. ఆధ్యాత్మిక జిజ్ఞాసువులెల్లరు వివరములు నెరుంగుటకు స్థానిక చిరునామాకు రావలసినదని ఈశ్వరీయ ఆహ్వానము నిచ్చుచున్నాము.

-: ఓం శాంతి :-

# ఆధ్యాత్మిక జాగృతి కలిగించే
## మా ప్రచురణలు

- ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శిని
- జ్ఞాన రాజయోగముల సప్తపది
- నేటి కోసం మేటి సంకల్పం
- భగవద్గీత యదార్థ సందేశము
- పవిత్ర యోగి జీవితము
- ఆత్మ-పరమాత్మలను తెలుసుకొనుట
- శివ-శంకరులలో తారతమ్యము
- అమూల్య జ్ఞాన రత్నములు
- సహజ రాజ యోగము-నిర్వికల్ప సమాధి
- కర్మల గుహ్య రహస్యము
- సహజ రాజ యోగము
- ఆత్మ మూడు కాలముల కథ
- మృత్యువుపై విజయము
- జీవితమును వజ్రతుల్యంగా చేసికొనుట ఎట్లు?
- విషయ వికారాలనెలా జయించాలి?
- పరమాత్మ పరిచయము
- సంస్థ పరిచయము
- ప్రజాపిత బ్రహ్మ జీవన గాథ
- పరమాత్మ సాక్షాత్కారము
- ధనం సంపాదించండి, కానీ ఎలా?
- విద్యార్థులూ! వీటిని ఆచరించండి.
- యువజనులారా మేల్కొనండి
- ఓ మాతా! నీవిపుడు జగన్మాతవుకా!
- శాంతి


ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము

11-8-1, సుబ్బరామయ్య స్కూల్ దగ్గర, విజయవాడ-1, అంతర్జాతీయ ముఖ్యకేంద్రము : ఆబూ పర్వతము, రాజస్థాన్.